
www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 16 ఏప్రిల్ 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





పునరావాస కార్యక్రమాలు వేగవంతం : కాకాణి

ప్రజాశక్తి-నెల్లూరు: మండలంలోని నెలటూరు గ్రామానికి సంబంధించి పునరావాస కార్యక్ర మాలను వేగంగా పూర్తి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా పరిషత్ కార్యాలయంలో కలెక్టర్ ఎం హరి నారాయణన్, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, ఆర్డిఓ మలోలతో కలిసి నెలటూరు, ఎస్సీ కాలనీ, నెలటూరు పాలెం గ్రామస్తులు, అధికారుల సమక్షంలో పునరావాస చర్యలపై మంత్రి చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కి సంబంధించి జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో నెలటూరు గ్రామంలో ఒక గ్రామ సభను ఏర్పాటు చేసి లబ్ధిదారుల అభ్యంతరాలను తెలుసుకొని తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. జెడ్పి సిఇఒ, చిరం జీవి, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నెలటూరు గ్రామస్తులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి కాకాణి

ముగ్గురు అధికారులకు పరీక్షే..!

2024 ఎన్నికల వేళ ముగ్గురు ఉన్నతాధికారులకు విషమ పరీక్ష నెలకొన్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల భారీగా ఐఎఎస్, ఐపిఎస్ అధికారులను బదిలీ చేశారు. అందులో భాగం కలెక్టర్, ఎస్పి, మున్సిపల్ కమిషనర్ కొత్తవారు వచ్చారు. అధికార వైసిపిలో విషమ పరిస్థితులు నెలకొన్న వేళ, ముగ్గురు అధికారులు ఒకేసారి మారడంతో ఏం జరుగుతుందోననే ఆసక్తిగా అందరూ ఎదురుచూస్తున్నారు. ఇటీవల ముగ్గురు ఎంఎల్ఎలను ఆపార్టీ బహిష్కరించింది. తమ హక్కుల కోసం పోరాటం చేయడం ఖాయం. కార్పొరేషన్లో వైసిపిలో నాలుగు గ్రూపులు హల్ చల్ చేస్తున్నాయి. ఎవరి మాట వినాలి, అభివృద్ధి ఎలా చేయాలనే విషయంలో కమిషనర్ పనితీరు ఎలా ఉంటుందోనని ఆసక్తి నెలకొంది. ఎస్పి జిల్లాకు పాతవ్యాడైనా రాజకీయ కోణంలో బంధుత్వం ఉండడంతో ఎలా ముందుకు సాగుతారోనని అందరిలోనూ ఉత్కంఠ నెలకొంది. ఎన్నికల వేళ ముగ్గురు ఉన్నతాధికారులు విషమ పరిస్థితులు ఎదుర్కోనున్నారు. రాజకీయాలకు తలొగ్గుతారా? తమ విధులు నిక్కచ్చిగా నిర్వహిస్తారా? చూడాల్సి ఉంది..

- బహిష్కరణ ఎంఎల్ఎలు ఓ వైపు
- కార్పొరేషన్లో నాలుగు గ్రూపులతో పితలాటకం
- పోలీసు అధికారికి బంధుత్వ గుబులు
- ఎన్నికల ఏడాది ఆసక్తికర పరిణామాలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

వైసిపిలో నెలకొన్న రాజకీయ విభేదాలు ఆ అధికారులకు ఒకింత సమస్యలు తెచ్చిపెడుతాయని తెలుస్తోంది. 2024 ఎన్నికల నాటికి అధికారపార్టీ టీమ్ను ఏర్పాటు చేసుకుంది. కలెక్టర్ హరినారాయణ బాధ్యతలు తీసుకున్నారు. నిక్కచ్చిగా, నిజాయతీగా ఉంటారని పేరుంది. ఎవరి మాట వినకుండా, ఏది నిజమైతే దానిపైనే పనిచేస్తారని తెలుస్తోంది. అధికారి వైసిపిలో ఇటీవల ముగ్గురు ఎంఎల్ఎలను ఆపార్టీ సస్పెండ్ చేసింది. అప్పటి నుంచి ఆపార్టీ అధిష్టానం వారిపై కక్షకట్టి వ్యవహరిస్తుంది. బహిష్కరణ ఎంఎల్ఎలు చెప్పింది కాకుండా, అక్కడ ఇన్ఛార్జ్లు చెప్పినట్లు చేయాలని ఆదేశాలు అందినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ కార్యక్రమాలకు ఆ ఎంఎల్ఎలను కనీసం ఆహ్వానించడం లేదు. వారు సిఫార్సు చేసే పనులు చేయొద్దని ఒత్తిడి పెరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో రెబల్ ఎంఎల్ఎలు తమ విధులు, నిధులు, హక్కుల కోసం పోరాటం చేయాల్సి ఉంటుంది. మరో ఏడాది సమయం ఉండడంతో ప్రోటో కాల్ వివాదం తోపాటు , పనులు చేసే విషయం లోనూ ఇబ్బందులు తలెత్తే అవకాశం కనిపిస్తోంది. కలెక్టర్ నిబంధనలు ప్రకారం వ్యవహరిస్తే వైసిపి నేతలకు ఆగ్రహం తెప్పి స్తుంది. నిబంధనలు పాటిం చకుంటే రెబల్ ఎంఎల్ఎల నుంచి ఆందోళనలు బయటకొస్తాయి. ఎన్నికల సమయంలోనూ ఎవైనా ఇబ్బందులు లేకుండా కలెక్టర్ చాకచక్యంగా వ్యవహరించాల్సి ఉంటే. ఇందులో ఆయన ఎలాంటి వ్యూహంతో ముందుకు వెళతారనే ఆసక్తి జనంలో నెలకొంది. ఎస్పిగా డాక్టర్ తిరుమ లేశ్వరరెడ్డిని నియమించారు. గతంలో నెల్లూరు రూరల్ డిఎస్పిగా పనిచేశారు. టిడిపి ప్రభుత్వంలో ఆయన విధులు నిర్వహించినా ఎక్కడా ఎలాంటి సమస్యలు లేకుండా చేసుకువెళ్లారు. సౌమ్యుడిగా, చట్టం ప్రకారం నడుచుకుంటారని పేరుంది. ఎన్నికల సమయంలో ఆయన జిల్లాకు రావడం పట్ల రాజకీయంగా ఆసక్తికర చర్చ సాగుతోంది. వైసిపి నేత ఆయనకు బంధువని ప్రచారం ఉంది. చెందిన గురవారెడ్డి కుమార్తె భర్త. అన్ని రాజకీయ పార్టీలతో ఒకేలా ఉంటారని అందరూ భావిస్తారు. ఎన్నికల సమయంలో అధికారపార్టీ నేతలు ఒత్తిళ్లు పెట్టి తమకు అనుకూలంగా వ్యవహరించాలని చూస్తే, రాజకీయ విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుంది. నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఆయన మరింత బాధ్యతగా పనిచేయాల్సి ఉంటుంది.కొందరు వైసిపి నేతలు ఎస్పీ తమవాడే అంటూ ప్రచారం చేసుకుంటున్నారు. టిడిపి నేతలు ఎవైనా పోరాటం చేస్తే మీడియా ముందుకు రావాలని చూస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఎస్పీ తిరుమలేశ్వర్రెడ్డి మరింత బాధ్యతగా వ్యవహరించాల్సి ఉంటుంది. గతంలో ఆయనకు ఉన్న మంచి పేరును కాపాడు కుంటూ, రాజకీయాలకు అతీతంగా వ్యవహరి స్తున్నారని రుజువైతే తప్ప ఆయన తన విధుల్లో విజయవంతం కాలేరని తెలుస్తోంది. మున్సిపల్ కమిషనర్ గా యువ అధికారి వికాస్ మర్మత్ ను నియమించారు. కార్పొరేషన్లో 54 స్థానాలు, 54 వైసిపి గెలుచుకుంది. ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో కార్పొరేటర్లు నాలుగు గ్రూపులుగా తయారయ్యారు. ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్రెడ్డి, రూరల్ ఇన్ఛార్జ్ ఆదాల ప్రభాకర్రెడ్డి, నెల్లూరు ఎంఎల్ఎ అనిల్ కుమార్యాదవ్, డిప్యూటీ మేయర్ రూప్కుమార్ యాదవ్ ఒకే పార్టీ అయినప్పటికీ ఎవరికి వారే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఒకరి పనిచేస్తే మరొకరు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఏ పని ముందుకు కదలడం లేదని తెలుస్తోంది. పార్టీ నుంచి బహిష్కరణకు గురైన కోటంరెడ్డికి ఇబ్బందులు పెట్టడానికి కొందరు., అనిల్కుమార్ మాట చెల్లకుండా మరికొందరు ఇలా మున్సిపల్ కార్పొరేషన్ విభిన్న వివిధాల మారింది. ఇలాంటి పరిస్థితుల్లో నూతన కమిషనర్ ఏ చేయాలి, ? ఎవరికి అనుకూలంగా వ్యవహరించాలి.? ఏ పని చేస్తే ఎవరి ఇబ్బంది ? నిధులు మంజూరుకు అడ్డంకులు ? నగర అభివృద్ధిని పక్కన పెట్టి వైసిపి రాజకీయం చేస్తుంది. కమిషనర్కు ఆటంకాలు జరిగేలా కనిపిస్తున్నాయి. యువ ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు అధికారపార్టీని కాదని, నిక్కస్సుగా వ్యవహించగలరా? అనే అనుమానాలు కలుగు తున్నాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలో ముగ్గురు ఉన్నతాధికారులకు ఈ ఎన్నికల వేళ విషమ పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఏం చేస్తారు. ఎలా చేస్తారో, చూడాల్సి ఉంది.



కలెక్టర్ ఎం హరినారాయణన్



ఎస్పి తిరుమలేశ్వరరెడ్డి



కమిషనర్ వికాస్ మర్మత్

భూసేకరణ ప్రక్రియ వేగవంతం

ప్రజాశక్తి-నెల్లూరు : జాతీయ రహదారి నుంచి కష్ణపట్నం పోర్టుకు అనుసంధాన రహదారుల నిర్మాణాలకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఎం హరి నారాయణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఆర్. అండ్ బి అతిధి గహంలో కలెక్టర్ హరి నారాయణన్, రెవెన్యూ, నేషనల్ హై వే, రోడ్లు భవనాల శాఖ అధికారులతో సమావేశమై జాతీయ రహదారి నుండి కష్ణపట్నం పోర్టుకు అనుసంధాన రహదారుల నిర్మాణాలకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ పురోగతి పై సమీక్షించారు. ఆర్.డి.ఒ శ్రీ మలోల, నేషనల్ హై వే ప్రాజెక్టు డైరెక్టర్ గోవర్ధన్, ఆర్. అండ్ బి ఎస్.ఈ గం గాధర్, ముత్తుకూరు తహశీల్దార్ సురేష్ పాల్గొన్నారు

అభివృద్ధి పనులకు ప్రాధాన్యత

ప్రజాశక్తి-నెల్లూరు : గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా మంజూరైన అభివద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తూ, వేగంగా పనులు చేపట్టాలని కలెక్టర్ ఎం హరి నారాయణన్ అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్ లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరైన అభివద్ధి పనులపై పర్యవేక్షక శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిం చారు.

'పాలిటెక్నిక్'లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు పాలిటెక్నిక్ కళాశాలలో చేరాలనుకునే ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ నెల 30వ తేదీ లోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కె మస్తాన య్య తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు, పాలిటెక్నిక్ కళాశాలలో వివిధ కోర్సుల ప్రవేశం కోసం మే 10వ తేదీన జరిగే ప్రవేశపరీక్షకు హాజరు కావాలని ఆయన కోరారు. పాలిసెట్ 2023 దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సంప్రదించాలని ఆయన కోరారు.

హౌసింగ్ పనులపై సమీక్ష

ప్రజాశక్తి -కందుకూరు : ఎంపిడిఒ కార్యాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో ఎంపిడిఒ పి.విజయశేఖర్ శనివారం సమీక్షా నిర్వహించారు. హౌసింగ్, జిజిపిఎం పనుల పురోగతి, త్రాగునీరు, నాడు-నేడు, జేఎస్ఎస్ కార్యక్రమాలపై సమీ క్షించారు. హౌసింగ్ ఎఇ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భూమిలో

పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

సిపిఎం రూరల్ కమిటీ డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు : రూరల్ నియోజకవర్గం, కల్లూరుపల్లి ప్రాంత పరిధిలో నిరుపయోగంగా ఉన్న 77 ఎకరాల 46 సెంట్లు భూమిపై కబ్జాదారుల కన్ను పడిందని,, జిల్లా అధికారులు స్పందించి ఆ ప్రభుత్వ భూమిని నిరుపేదలకు పంపిణీ చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం రూరల్ కమిటీ ఆధ్వర్యంలో కల్లూరుపల్లి ప్రాంతంలోని నిరుప యోగంగా ఉన్న భూమిను శుభ్రం చేసుకుని నివాసం ఉంటున్న నిరుపేదలు సర్వోదయ కళాశాల ప్రాంతం నుంచి కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కల్లురుపల్లి ప్రాంతంలో ఉన్న భూమిలో పేదలకు ఇళ్లస్థలాలుగా కేటాయించి పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఎం రూరల్ కార్యదర్శి బత్తల క్రిష్ణయ్య, సిపిఎం రూరల్ కార్యదర్శి వర్గ సభ్యులు కిన్నెర కుమార్లు మాట్లాడుతూ నిరుపేదలు ఈ ప్రాంతంలో గుడిసెలు వేసుకొని నెల రోజుల నుంచి జీవనం సాగిస్తున్నారని, ప్రభుత్వం స్పందించి ఆ స్థలాన్ని నిరుపేదలకు పంపిణీ చేయాలన్నారు. సిపిఎం రూరల్ కార్యదర్శి వర్గ సభ్యులు కొండ ప్రసాద్ , సిపిఎం శాఖ కార్య దర్శులు నరసయ్య, ఎస్కె కాలేషా, భూ పోరాట కమిటీ సభ్యులు మదన్, తరుణ్,పెంచలయ్య, సుబ్బయ్య, వేమాలమ్మ, రాజేశ్వరి ఉన్నారు.



ధర్నా చేస్తున్న నాయకులు

జగనన్న కాలనీ పనులు వేగవంతం

నెల్లూరు : నవరత్నాలు పథకంలో భాగంగా పేదలందరికీ శాశ్వత గహ వసతి కల్పించే దిశగా రూపొందిస్తున్న జగనన్న కాలనీల్లో నిర్మాణ పనులను వేగవంతం చేసి, పూర్తి చేసిన గహాలను లబ్ధిదారులకు అందజేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. శనివారం కార్పోరేషన్ కార్యాలయంలో జగనన్న కాలనీ నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు.

గంజాయి విక్రయ ముఠా అరెస్టు

నెల్లూరు : కూరగాయల వ్యాపారం ముసుగులో అక్రమంగా గంజాయి అమ్మకాలు సాగిస్తున్న ఐదుగురు ముఠా సభ్యులను పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి 4 సెల్ పోన్లు స్వాధీనం చేసు కోవడంతోపాటు 5.3 కేజీల గంజాయిని సీజ్ చేశారు. శనివారం ఉమేష్ చంద్రా కాన్ఫరెన్స్ హాలులో ఎస్ఈబి ఇన్ఛార్జి డి.హిమవతి, ఎన్ఫోర్సుమెంట్ సూపరింటెండెంట్ ఎస్. రవికుమార్, అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ ఎస్. కృష్ణకిషోర్రెడ్డి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. నెల్లూరు-1 పరిధిలో కూరగాయల హెూల్సేల్ దుకాణం ముందు కొనుగోలు దారులైన, మూలాపేట, రాజీవ్ గృహకల్ప ప్రాంతానికి చెందిన పళనిరాజు , చిన్న బజారు, కామాటి వీధి సమీపంలోని క్రిష్ణమందిరానికి చెందిన కాపులూరి కార్తిక్ గంజాయి విని యోగించే వారు. సంతపేటకు చెందిన షేక్ మాబాష, కరెంటు ఆఫీస్ సెంటర్ , గాయిత్రినగర్ ప్రాంతానికి చెందిన షేక్ జరీనలను గంజాయి సరఫరా చేస్తున్న షేక్ అబ్దుల్ను అరెస్టు చేశారు.

పనులు పరిశీలన

ప్రజాశక్తి -గుడ్లూరు : మండలంలోని మోచర్ల గ్రామం తెట్టు హబిటేషన్లో చెరువు పూడికతీత పని, రైల్వే బ్లాక్ ప్లాంటేషన్ పనులను డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ డి వెంకటరావు శనివారం పరిశీలించారు. కూలీలతో మాట్లాడారు. ఎపిఒ వినయ్, సిటిఎ రమన రెడ్డి, ఇసి వెంకటేశ్వర్లు, టిఎ మాదుబాబు, ఎఫ్ఎ భాష, ఆశ వర్కర్ సుజాత ఉన్నారు.

ఆలయాన్ని సందర్శించిన ఎంఎల్ఎ 'గోపిరెడ్డి'

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు అంకమ్మ దేవాలయాన్ని నరసరావుపేట ఎంఎల్ఎ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి శనివారం సందర్శించారు. దేవాలయ నిర్మాణ పనులను పరిశీలించి తన నియోజకవర్గంలో కూడా ఓ దేవాలయాన్ని నిర్మించ తలపెట్టినందున ఎంఎల్ఎ చొరవతో నిర్మాణం అవుతున్న అంకమ్మ దేవాలయాన్ని సందర్శించి పరిశీలించినట్లు శ్రీనివాస్రెడ్డి చెప్పారు. తొలుత మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం సందర్శించి పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఆవులు మాధవరావు, దివి లింగయ్య నాయుడు, మాదాల మాల్యాద్రి ఉన్నారు.

ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్వహణపై సమీక్ష

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో సాగునీటి, త్రాగునీటికి ఇబ్బంది లేకుండా ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్వహణ పటిష్టంగా అమలు చేయాలని కలెక్టర్ యం. హరి నారా యణన్, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.శనివారం మధ్యాహ్నం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ కలెక్టర్ హరి నారాయణన్, ఇరిగేషన్, సోమశిల, తెలుగుగంగ ప్రాజెక్టుల ఇంజనీరింగ్ అధికారులతో సమావేశమై సమీక్షించారు. ఇరిగేషన్ ఎస్.ఈ కష్ణమోహన్, సోమశిల ప్రాజెక్ట్ ఎస్.ఈ వెంకట రమ ణారెడ్డి, ఇరిగేషన్, సోమశిల, తెలుగుగంగ ప్రాజెక్టుల అధికారులు పాల్గొన్నారు.

ఆస్తి పన్ను చెల్లింపుపై రాయితీ

నెల్లూరు : 2023-24 ఆర్థిక సంవత్సరం నకు సంబంధించి చెల్లించాల్సిన ఆస్థి పన్నులను ఈ నెలాఖరు లోపు చెల్లిస్తే 5 శాతం రాయితీ అమలులో ఉన్న అంశము పై పన్ను చెల్లింపుదారులకు విస్తతంగా ప్రచారం కల్పించి పన్ను వసూళ్లను పెంచాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ అధికారులను ఆదేశం చారు. నగర పాలక సంస్థ రెవెన్యూ విభాగం అధికారులతో కార్యాలయంలోని కమిషనర్ ఛాంబర్ లో శనివారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

బాధితులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక 12వ డివిజన్ పరిధిలోని నవలాకులతోట, 4వ మైలు, రాజగోపాలరెడ్డినగర్ ప్రాంతంలో శుక్రవారం రాత్రి 8.30 గంటల సమయంలో ప్రమాదవశాత్తు వంట గ్యాస్ సిలెండర్ లీకేజీ కారణంగా మూడు ఇళ్లు అగ్నికి ఆహుతి కావడంతో బాధిత కుటుంబాలు సర్వస్వం కోల్పోయారని ప్రభుత్వం స్పందించి తక్షణ సహాయం చేసి ఆదుకోవాలని స్థానిక సిపిఎం శాఖ నాయకలు, గిరిజన సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం ఈ మేరకు జిల్లా అగ్నిమాపక నియంత్రణాధికారి శ్రీకాంత్ను బాధిత కుటుంబ సభ్యులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఎండి అబ్దుల్ అజీజ్, గిరిజన సంఘం నాయకులు దినారి ప్రభాకర్ బాధిత కుటుంబాలకు చెందిన మానికల రమణమ్మ, పేరం బుజ్జమ్మ, కట్టా సంపూర్ణ, తదితరులున్నారుఅగ్ని ప్రమాద బాధితులను నగర మేయర్ స్రవంతిజయవర్ధన్ సంఘటనా స్థలానికి చేరుకొని వారిని పరామర్శించి తమ వంతుగా ఒక్కో గిరిజన కుటుంబానికి రూ.5 వేల నగదు , నిత్యావసర సరుకులు అందజేశారు.

కేంద్రీయ విద్యాలయంలో ప్రవేశానికి

దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు కేంద్రీయ విద్యాలయంలో 1వ తరగతిలో ప్రవేశానికి ఆన్లైన్లో దరఖాస్తులు ప్రారంభమయ్యాయని కేంద్రవిద్యాలయం ప్రిన్సిపల్ టి రవీంద్ర కుమార్ తెలిపారు. ఈ నెల 17న చివరి తేదీ వరకూ దరఖాస్తు చేసుకోవచ్చని రవీంద్ర కుమార్ తెలిపారు.

డిఎస్పిలకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు డిఎస్పి కండే శ్రీనివాసులకు, నెల్లూరు హెూంగార్డు డిఎస్పి ఎస్ చంద్రమోహన్కు ఉత్తమ ఉగాది పురస్కారాలు వచ్చిన సందర్భంగా హోంగార్డుల తరపున కందుకూరు సబ్ డివిజన్ ప్లాటున్ కమాండర్ ఆర్.ఎం రాయుడు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎస్కె మునీర్ బాషా, ఎస్.కె అబ్దుల్ కలీల్, వి రమేష్ బాబు, ఎస్.కె ముక్తార్ అహ్మద్, ఈ నాయతుల్లా, కే వై దాస్, పి బ్రహ్మానందం ఉన్నారు.

మట్టి నమూనాలు సేకరణ..!

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలంలోని శనివారం వ్యవసాయ శాఖ అధికారులు మట్టి నమూనాలను సేకరించారు. మండల వ్యవసాయ శాఖ అధికారి యు. గీతాకు మారి పర్యవేక్షణలో ఈ సేకరణ జరిగింది.

మోడీని గద్దె దించాలి.. దేశాన్ని కాపాడుకోవాలి..

నెల్లూరు : మోడీని గద్దె దింపాలని, దేశాన్ని కాపాడుకోవాలని కోరుతూ బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక నిరంకుశ విధానాలపై, నెల్లూరు రూరల్ మండలంలో రెండో రోజు ప్రచార భేరి కొనసాగింది. ఈ సందర్భంగా దేవరపాలెం లోని విద్యుత్ సబ్స్టేషన్ ముందు పెంచిన విద్యుత్ ట్రూ అప్ ఛార్జీలను, వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు పెడుతున్న విధానాన్ని రద్దు చేయాలని ప్రజలపై వేస్తున్న విద్యుత్ బారాలను తగ్గించాలని ధర్నా నిర్వహించారు. సిపిఎం రూరల్ మండల కార్యదర్శి ఆలూరు తిరుపాలు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అల్లాడి గోపాల్ మాట్లాడారు.మోడీ గద్దె దించి దేశాన్ని కాపాడుకోవాలన్నారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం వి రమణ, సిపిఎం మండల నాయకులు పూడిపర్తి జనార్ధన్, ఈ భాస్కర్, జానా లక్ష్మీ ప్రసాదు, అట్లా అనిల్, పేరత్తూరు నాగరాజు, గడ్డం శీనయ్య, ఎగ్గోలు ప్రతాపు, సిపిఐ నాయకులు ఆది నారాయణ, నాగేంద్ర పాల్గొన్నారు.

కందుకూరు : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో మోడిని గద్దె దింపి భారతదేశాన్ని కాపాడుకుందాం అంటూ ప్రచార యాత్రను శనివారం ప్రారంభించారు. సిపిఐ, సిపిఎం నాయకులు మాట్లాడారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకూరు మాలకొండయ్య, సిపిఎం సీనియర్ నాయకులు ముప్పరాజు కోటయ్య, సిపిఐ కందుకూరు నియోజకవర్గం కార్యదర్శి బూసి సురేష్ బాబు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్ఎ గౌస్, ఎఐటియుసి కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి వై ఆనంద మోహన్, సిపిఐ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు షేక్ హుస్సేన్, ఎఐటియుసి నాయకులు మురళి, కోటేశ్వరరావు, స్వర్ణకారుల సంఘం నాయకులు బాల బ్రహ్మచారి, సిపిఐ నాయకులు యనమల కొండయ్య, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు షేక్ మున్వర్ సుల్తానా, టి వెంకట్రావు, సిఐటియు పట్టణ అధ్యక్షులు డి రామ్మూర్తి, సిఐటియు నాయకులు ఎం ప్రసాదు ఉన్నారు.



నెల్లూరు రూరల్లో..



కందుకూరులో...

'జగనన్న'కు విశేష స్పందన..!

రూరల్ అభివృద్ధికి మరిన్ని నిధులు - మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : "జగనన్నే మా భవిష్యత్తు" కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని, మంత్రి కాకాణి గోవర్దన్రెడ్డి తెలిపారు. శనివారం వైసిసి జిల్లా కార్యాల యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. వైసిపి ఏప్రిల్ 7వ తేదీన "జగనన్నే మా భవిష్యత్తు" పేరుతో మెగా పీపుల్స్ సర్వే కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రజలు వారి పిల్లల భవిష్యత్తు కోసం సిఎం జగనన్న ప్రభుత్వంపై ఉన్న నమ్మకాన్ని ప్రజా మద్దతు సర్వే ద్వారా నమోదు చేస్తున్నారన్నారు. జగనన్నే మా భవిష్యత్తు మెగా సర్వే కార్యక్రమం వారం రోజుల్లోపే విశేష ప్రజాదరణను సొంతం చేసు కుందన్నారు. కేవలం వారం రోజుల్లో వైసిపి 7లక్షల మంది సైనికులు 62 లక్షల కుటుం బాలకు చేరువయ్యారని, సిఎం జగనన్న ప్రభుత్వంపై తమ విశ్వాసాన్ని 47 లక్షల మంది 82960 82960 మిస్డ్ కాల్ ఇచ్చి వ్యక్తం చేశారన్నారు. సిఎం జగనన్న పాలనపై ప్రజల్లో ఉన్న నమ్మకం వల్లే వైసిపి మెగా పీపుల్ సర్వేను విజయవంతంగా నిర్వహిస్తోంది. ఈ సర్వేలో వచ్చే ఫలితాలను నియోజకవర్గ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రదర్శిస్తామన్నారు. నెల్లూరు రూరల్ నియోజకర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు పెద్ద పీట వేస్తున్నామని, అందులో బాగంగానే బారాషాహీద్ దర్గా అభి వృద్ధికి ముఖ్య మంత్రి రూ 15 కోట్లు మంజూరు చేశారన్నారు. అధాల ప్రభాకర్రెడ్డి ముఖ్య మంత్రితో మాట్లాడి చేశారని, రూరల్ లో అనేక అభివృద్ధి మరిన్ని నిధులు వస్తాయన్నారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆనం అరు ణమ్మ, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి , ఎంఎల్ఎ మానుగుంట మహిధర్ రెడ్డి , ఎంఎల్సి మేరిగ మురళీధర్ పర్వతరెడ్డి చంద్రశేఖర్రెడ్డి ,రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టుకూరు చిరంజీవి రెడ్డి డిసిసిబి ఛైర్మన్ కామిరెడ్డి సత్య నారాయణ రెడ్డి ,నుడా ఛైర్మన్ ముక్కాల ద్వార కానాథ్ , విజయా డెయిరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, మాజీ బిసిసిబి ఛైర్మన్ ఆనం విజయ్ కుమార్ రెడ్డి డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి -కందుకూరు : పదో తరగతి విద్యార్థినిపై అత్యాచారానికి యత్నించిన ఉపాధ్యాయుడిని అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సమావేశం శనివారం జరిగింది. ఆ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీహర్ష మాటా ్లడుతూ కందుకూరులోని బిఆర్ ఆక్స్ఫర్డ్ స్కూల్లో చదువుతున్న విద్యార్థినిపై అదే స్కూల్లో సోషల్ బోధించే టీచర్ రమేష్ ఎవరూ లేని సమయంలో విద్యార్థిని ఇంటికి వెళ్లి అసభ్యకరంగా ప్రవర్తిం చడం దారుణమన్నారు. లింగసముద్రం మండలంలోని అన్నెబోయిన పల్లిలో 3వ తరగతి చదివే బాలిక పై అదే ఊరికి చెందిన ఓ మైనర్ బాలుడు అత్యాచారం చేయడం దారుణమ న్నారు. ఈ సంఘటనలు తీవ్రంగా ఖండిస్తు న్నామన్నారు.ఎక్కడ చూసినా మహిళలపై అఘాయిత్యాలు, అత్యాచారాలు జరుగుతు న్నాయన్నారు. దిశ, నిర్భయ చట్టాలు ఎన్ని ఉన్నా అవి కేవలం నామమాత్రంగా అమలవుతు న్నాయన్నారు. పదో తరగతి విద్యార్థి నిపై అత్యా చారానికి యత్నించిన రమేష్ పై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాల న్నారు. 3వ తరగతి విద్యార్థిని పై అత్యాచారానికి పాల్పడిన బాలుడి పై చట్టం ప్రకారం చర్యలు తీసు కోవాలన్నారు. విద్యార్థిని కుటుంబానికి నష్టపరి హారం అందించాలన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకులు కమతం హేమంత్ కుమార్ తదితరలు ఉన్నారు.

మండల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండల అభివృద్ధికి ఎంపిపి ఉప్పల స్వర్ణలత పేర్కొన్నారు. శనివారం ఎంపిడిఒ సమావేశ మందిరంలో సర్వసభ్య సమా వేశం జరిగింది. ఎంపిడిఒ కన్నం హేమలత అధ్యక్షతన జరి గిన ఈ సమావేశంలో ఎంపీపీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జెడ్పిటిసి ఎంబేటీ శేషమ్మ, మండల ఉపాధ్యక్షు లు శ్రీనివాసులు నాయుడు ఉన్నారు.

ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి..

ప్రజాశక్తి -పొదలకూరు : రాష్ట్రంలో అరాచకపాలన కొనసాగుతోందని టీడీపీ మండలాధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు,పట్టణ అధ్యక్షుడు బొద్దులూరి మల్లికార్జున్ నాయుడు విమర్శించారు. శనివారం పట్టణంలోని విఘ్నేశ్వర కాలనీలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. టిడిపి నాయకులు కోవూరు బక్కయ్య నాయుడు, జమీర్ భాష,సాదం గిరి ,తల్లిక ప్రసాద్, బాలచంద్ర, వెంకట రమణయ్య, కష్ణ ,జయ కష్ణ ,పవన్ ,తుమ్మల పెంచలయ్య ,పెంచలనాయుడు బషీర్ , తదితరులు పాల్గొన్నారు

ఇంటింటా సర్వే

తోటపల్లిగూడూరు : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిపాలనపై ప్రజలు అపార విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నారని సచివాలయాల మండల కన్వీనర్ తలమంచి సురేంద్ర బాబు పేర్కొన్నారు. శనివారం ఆయన వైసిపి మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్ తో కలసి మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా సురేంద్ర బాబుమాట్లాడారు. ఏఎంసి డైరెక్టర్ మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్, మాజీ జెడ్పీటిసి మన్నెం చిరంజీవి, హరిప్రసాద్ ఉన్నారు.

ఉలవపాడు : మండలంలోని భీమవరం గ్రామ సచివాలయం1లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా గృహ సారథులు, కన్వీనర్లు ఇంటింటా తిరుగుతున్నారు. నాయకులు చీమకుర్తి కష్ణారెడ్డి, కూనం రవీంద్ర రెడ్డి, వింతా కష్ణారెడ్డి, కాకర్లపూడి లక్ష్మీనారాయణ రాజు, టంకం సురేష్ సచివాలయ కన్వీనర్ టంకం జ్యోతి గహసారథులు వింతా శివకోటిరెడ్డి, కాకర్లపూడి లక్ష్మీరాధ , కోవూరు చిరంజీవి ఉన్నారు.

ప్రజాశక్తి -పొదలకూరు : మండలంలోని పులికల్లు పంచాయతీ లో శనివారం ఎన్ఎల్ఎం, ఓడిఎఫ్ అంశాలను పరిశీలించారు. గ్రామ పంచాయతీ నందు గల వివిధ ప్రభుత్వ భవనాల్లో పనితీరుపై ఆరా తీశారు. ఈ సర్వే లో సర్పంచ్ జి. వి. సుబ్బమ్మ, కార్యదర్శి మాధవి ఇంజినీరు అసిస్టెంట్ అరుణ, గ్రామ పెద్దలు జి. నారాయణ రెడ్డి, అంగన్వాడీ టీచర్స్, వాలంటీర్లు, గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

'ఆక్స్‌ఫర్డ్'లో వెజిటబుల్ డే

ప్రజాశక్తి -కందుకూరు : ఆక్సఫర్డ్ పాఠశాలలో శనివారం వెజిటబుల్ డే ని నిర్వహించారు. పాఠశాల ఛైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ మన జీవనంలో కూరగాయ యొక్క పాత్ర కీలకమని ప్రతి కూరగాయలు శరీరానికి కావాల్సిన విటమిన్లు, ప్రోటీన్స్ సంవృద్ధిగా ఉంటాయన్నారు. పాఠశాల డైరెక్టర్స్ జి బాల భాస్కర్, బి నరేంద్రబాబు, ప్రిన్సిపాల్ మల్లికార్జున , రామారావు పాల్గొన్నారు.



'ఇంటూరి' ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కందుకూరులోని విజయ బాలాజీ కళ్యాణ మండపంలో ముస్లిం సోదరులకు శనివారం ఇఫ్తార్ విందు నిర్వహించారు. నెల్లూరు పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, నియోజకవర్గ ఇన్ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఉపవాసం ముగిసిన వెంటనే ముస్లిం సోదరులు అంతా నమాజ్ చేసి, తర్వాత ఆత్మీయ విందులో పాల్గొన్నారు. షేక్ అబ్దుల్ అజీజ్, ఇంటూరి నాగేశ్వరరావులను ముస్లిం సోదరులు ఘనంగా సత్కరించారు. నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ సలాం, నియోజకవర్గ ఐటీడీపీ కోఆర్డినేటర్ షేక్ మున్నా, షేక్ ఫిరోజ్, రూబీ, జియాఉద్దీన్, గౌస్ భాషా, అహ్మద్, ఖలీల్, షేక్ మాబాషా, షరీఫ్ ఆసిఫ్ బాషా, హయత్ బాషా, నియమతుల్లా, సాబీర్ ఖాన్, అల్లాబక్షు, జలదంకి సుధాకర్, మండల పార్టీ అద్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, జనిగర్ల నాగరాజు ఉన్నారు.



'ప్రకాశం' విద్యార్థులకు బహుమతులు

ప్రజాశక్తి -కందుకూరు : జెఎన్టియు అనంతపురం పరిధిలోని విశ్వోదయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కాలేజీ (విట్స్) శనివారం జాతీయ స్థాయిలో జరిగిన వివిధ సాంకేతిక పోటీలలో ప్రకాశం ఇంజినీరింగ్ విద్యార్థులు అగ్ర తాంబూలం అందుకున్నారు. సమాజ హిత నమూనా ప్రాజెక్టు రూపకల్పనలో రెండు బహుమతులు, పోస్టర్ రూపకల్పన, పరిశోధన పత్రం సమర్పణలో ఒక్కొక్కటి వంతుల బహుమతులు అందుకున్నారు. పోటీలో అగ్రభాగాన నిలిచారని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య హర్షం వ్యక్తం చేశారు. బహుమతిని పొందిన వారిలో డి సునీల్, కే సాయి కుమార్, ఎం సతీష్ ఉన్నారు. పంట ఉత్పత్తిని ఫోటో ఆప్లోడ్ చేస్తే అంచనా వేసే ప్రాజెక్టు రూపొందించిన వి సీత, పి స్పందన, కె శ్రీలక్ష్మిలు ద్వితీయ బహుమతిని అందుకున్నారు. ఇసుక బ్యాటరీ అంశంపై పి సౌజన్య, జి శ్రావణి తయారుచేసిన పోస్టర్ను ద్వితీయ స్థానం లభించింది. వాయు, సోలార్లతో సంయుక్తంగా ఉత్పత్తి అయ్యే విద్యుత్తును గ్రిడ్కు అనుసంధానం చేయడంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారం మార్గాలను సూచిస్తూ మౌనిష రూపొందించిన పరిశోధనా పత్రానికి కూడా ద్వితీయ స్థానం దక్కిందని రామయ్య పేర్కొన్నారు. శిక్షణ ఇస్తున్న ఆకడమిక్ ఇన్చార్జి ఎస్ఎం మీరావాలి కషిని కాలేజీ సాంకేతిక డైరెక్టర్ కె విజయ్ శ్రీనివాస్ అభినందించారు.



అంతా మంచే జరుగుతుంది..

ప్రజాశక్తి-ఉదయగిరి: రానున్న రోజుల్లో అంతా మంచే జరుగుతుందని మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మర్రిపాడు మండలంలోని బ్రాహ్మణపల్లి అతిథి భవనంలో ఉదయగిరి సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి, మండల కన్వీనర్ అక్కి భాస్కర్ రెడ్డి వైసిపి నాయకులతో ఆయన మాట్లాడుతూ వస్తున్న అపోహలను నమ్మొద్దని ఉదయగిరి నియోజకవర్గం టికెట్ ఇన్‌ఛార్జ్ రచనా రెడ్డికి ఖాయమైందని ఇక నుండి అంతా మంచిగా జరుగుతుందని నాయకులకు భరోసా ఇచ్చారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి దక్షిణ రచనా రెడ్డి, తమ్ముడు రాజారెడ్డి పేరును తీసుకెళ్లగా రచనా రెడ్డినే ఖాయం చేశారని, ఈనెల 30న రచనా రెడ్డి పేరును ఖరారు చేస్తున్నామన్నారు. మేకపాటి గౌతమ్ రెడ్డి వ్యవసాయ కళాశాలలో గౌతమ్ రెడ్డి కాంస్య విగ్రహం ఏర్పాటుకు ఓపెనింగ్‌కు సిఎం జగన్‌మోహన్ రెడ్డి రానున్నారని తెలిపారు. ఈ నెల చివరిలో పేరును ప్రకటించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొల్లు బోయిన కష్ణ, వైసిపి నాయకులు తిరుపతి రెడ్డి, కల్లూరి కష్ణారెడ్డి, ఇత్తడి రమణయ్య, నియోజకవర్గం నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రాజమోహన్‌రెడ్డి

ఆర్‌టిసి డిఎంకు కృతజ్ఞతలు

ప్రజాశక్తి-కావలి: కావలి ఆర్టీసీ డిపో పరిధిలోని కొండాపురం మండలం, తూర్పు పాలెం గ్రామానికి గత కొద్దీ నెలలుగా గ్రామంలోకి బస్సు లేక ప్రజలు ఇక్కట్లు పడుతు న్నారు. పలు పత్రికలలో వచ్చిన కథనం మేరకు కావలి డిపో మేనేజర్ శ్రీనివాసులు వెంటనే స్పందించి,బస్సును యథావిధిగా తూర్పు పాలెం గ్రామంలోకి శనివారం నడిపారు. వివరాల్లోకి వెళ్లితే నెల్లూరు జిల్లాకు మారుమూల ప్రాంతమైన తూర్పు పాలెం గ్రామంకు ఒకే ఒక్క బస్సు సాయంత్రం టైంలో ఉండి.ఆ బస్సు కావలిలో సాయంత్రం 5 గంటలకు కదిలిరాత్రి7గం టలకు తూర్పుపాలెం గ్రామానికి వెళ తుంది.గత నాలుగు నెలల కింద గ్రామంలో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం కారణంగా గ్రామస్తులు బస్సులు వద్ద రోడ్డుపాటు నిలవాలని తెలపడంతో బస్సును నిలిపారు. రోడ్డు మరమ్మతుల పనులు పూర్తయి మూడు నెలలు కావస్తున్నా బస్సు గ్రామంలోకి రాక గ్రామ సమయంలో వద్దుల, చిన్నపిల్లలు, విద్యార్థులు చీకటిలో రెండు కిలోమీటర్ల వరకు నడిచి ఇక్కట్లు పడుతున్నామని మీడియాకు తెలియ జేశారు. దీంతో వెంటనే స్పందించిన డిఎం శ్రీనివాసులు తూర్పుపాలెం గ్రామానికి బస్సు నడపడంతో గ్రామస్తులు ఆర్టీసీ డిఎం శ్రీనివాసులుకు ధన్యవాదాలు తెలిపారు.



పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించిన 'బొల్లినేని'

ప్రజాశక్తి-కలిగిరి: కలిగిరిలోని పొగాకు బోర్డు వేలం కేంద్రాన్ని శనివారం ఉదయగిరి మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ బొల్లినేని వెంకట రామారావు సందర్శించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల నుండి పొగాకు విక్రయించడానికి వచ్చిన బోర్డుకు విచ్చేసిన రైతుల్ని కలిసి పొగాకు దిగుబడులు, గిట్టుబాటు ధరలు గురించి అడిగి తెలుసుకున్నారు. వేలం కేంద్రంలో పొగాకుకు నాణ్యత ప్రమాణాలను బట్టి రేట్లు ఏ విధంగా పడుతున్నాయని విషయమై బోర్డు నిర్వహణాధికారి మహేష్‌తో చర్చించారు.రైతులకు నష్టం రాకుండా గిట్టుబాటు ధర వచ్చేలా కృషి చేయాలని సూచించారు. ఓపెన్ పొగాకు వేలం కేంద్రం అధికారులతో మాట్లాడి మరోవైపు కంపెనీ బయ్యర్లకు పలు సూచనలు చేశారు.మెట్ట ప్రాంత రైతులకు ఆసరాగా నిలిచే పొగాకు సాగును మరింతగా వద్ధి చేసే విధంగా రైతులను ప్రోత్సహించాలని బొల్లినేని రామారావు పిలుపు ఇచ్చారు. ఆయన వెంట కలిగిరి మండలం, కొండాపురం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

ప్రజాశక్తి-కావలి: సమాజంలో విద్యార్థులు యువత భారత రాజ్యాంగ నిర్మాత ఆశయాలపై అవగాహన పెంచుకొని దేశ ప్రగతికి తోడ్పడాలని సామాజిక ఉద్యమ కార్యకర్త ఎం. మాలకొండారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ముసునూరు ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల బాలికల పాఠశాల ఆవరణలో భారతరత్న బిఆర్ అంబేద్కర్ జయంతి స్ఫూర్తితో భారత రాజ్యాంగ నిర్మాత ఆశయాలపై అవగాహన సదస్సుల నిర్వహించారు. భారతరాజ్యాంగ నిర్మాతలు భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబూ రాజేంద్ర ప్రసాద్, ఎందరో స్వాతంత్ర సమరయోధుల ఎంతో మేధావులు రాజ్యాంగాన్ని రెండు సంవత్సరాల11 నెలల18 రోజులు రచించి దేశానికి అందించారన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్యామ్ సుధాకర్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని నూతన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

ఉచిత కోచింగ్

ప్రజాశక్తి-కావలి: మే 10వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా జరుగనున్న పాలీసెట్-2023ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఈనెల 17 వతేదీ నుండి కావలి విశ్వోదయ బాలికోన్నత పాఠశాలలోను, రుద్రకోట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు ఉచితంగా శిక్షణ అందిస్తారని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రుద్రకోట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఎ.సునీల్ కుమార్ ప్రియా శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పదవ తరగతి పరీక్షలు పూర్తయినందున సందర్భంగా ఇంజనీరింగ్ డిప్లొమా చదవగోరు విద్యార్థులకు పాలిటెక్నిక్ కళాశాలలో అడ్మిషన్లకు సంబంధించిన వివరాలను ఆయన తెలియజేశారు. కావలి మండలం రుద్రకోట పాలిటెక్నిక్ అడ్మిషన్లకు సంబంధించిన ప్రవేశపరీక్ష పాలిసెట్-2023 మే,10న రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుందని తెలిపారు. దీనికి దరఖాస్తు చేసుకొనుటకు ఈనెల 30వతేదీ .అభ్యర్థులు ఆన్‌లైన్ విధానం ద్వారా కావలి ప్రభుత్వ పాలిటెక్నిక్, రుద్రకోటకి వెళ్ళి, దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. లేదా నెట్ సెంటర్ ద్వారా కూడా చేసుకోవచ్చన్నారు. పరీక్ష ఫీజు ఓ.సి.-బి.సి.- లకు రూ.400.లు, ఎస్.సి-ఎస్.టిలకు రూ.100ఉంటుందన్నారు.మొదటిసారిగా ఈపరీక్షకు కావలిని ఒక పరీక్షాకేంద్రంగా అవకాశం కల్పించారన్నారు. విద్యార్థులు కావలిని పరీక్షాకేంద్రంగా ఎంపిక చేసుకోవచ్చన్నారు. పాలిసెట్ -2023 ప్రవేశపరీక్షకు సంబంధించిన ఉచిత కోచింగ్ కావలి ప్రభుత్వ పాలిటెక్నిక్ అధ్యాపకుల నిర్వహిస్తారని తెలిపారు. ఈకోచింగ్ ఏప్రిల్ 17వతేదీ నుండి మొదలవుతుం దన్నారు. కోచింగ్ తరగతులు కావలి విశ్వోదయ బాలికోన్నత పాఠశాలలో రుద్రకోట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోనూ జరుగుతాయని వివరించారు. ఈ సమాచారానికి సంబంధించిన తదుపరి వివరాలకు 9949022772, 9849203455, 8309434196 మొబైల్ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

మట్టి నమూనాల సేకరణపై శిక్షణ

ప్రజాశక్తి-కావలి: వ్యవసాయ సబ్‌డివిజన్ పరిధిలోని గ్రామ వ్యవసాయ సహాయకులకు మట్టి నమూనాలు సేకరణపై కావలి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో శిక్షణ తరగతులు శనివారం నిర్వహించారు. కావలి మండలంలో సహాయవ్యవసాయ సంచాలకులు కన్యయ్య వ్యవసాయాధికారిణి ఎ.లలిత గ్రామ వ్యవసాయసహాయకులకు శిక్షణ నిర్వహించారు. పంటకోతలు అయిపోవడం వలన రైతుల పొలాలలో మట్టి నమూనాల సేకరణ పద్ధతులను ఈ సందర్భంగా వివరించారు. పొలం గట్టునుండి 6అడుగుల లోపల నమూనాలను సేకరించ కూడదని, చెట్ల నీడన పొలంలో నమూనాలు తీయరాదని,ఎరువు వేసిన ప్రాంతంలో నమూనాలు సేకరించరాదని.పంటలు వేసే పొలాలలో 6అంగుళాల లోతు, ఉద్యాన పంటలకు 5అడుగుల లోతు వరకు మట్టినమూనాలు సేకరించాలని తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి ఎ.లలిత మాట్లాడుతూ నమూనా ఫలితాలను బట్టి, ఎరువుల వాడకం, పిపాద్దు వేసే విధానం, సమస్యాత్మక నేలలకు 'జనగా'ఉప్పు, క్షారనేలలకు జిప్సం, సున్నం వేయు పద్ధతులను వివరించారు. తదుపరి క్షేత్రస్థాయిలో రైతుల పొలంలో నమూనాలను సేకరించే పద్ధతులను వివరించారు.



నిత్యావసర సరుకులు అందజేత

ప్రజాశక్తి-కొండాపురం: మండలంలోని నర్రో రాజుపాలెం గ్రామ గల వినాయక పురం గిరిజన కాలనీలో ప్రమాదవశాత్తు 5 పూరిళ్లు అగ్ని ప్రమాదం జరిగి పూర్తిగా దగ్ధమయ్యాయి.ఈ ప్రదేశాన్ని పరిశీలించి ఆ కుటుంబాలను పరామర్శించి కోవూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పోలం రెడ్డి దినేష్ రెడ్డి. ఆ కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ తరఫున బియ్యం, నిత్యావసర సరుకులు, బట్టలు అందజేశారు.ఈ కార్యక్రమం లో తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు కొటంరెడ్డి అమరేంద్ర రెడ్డి, చెముకుల కష్ణ చైతన్య కరకటి మల్లికార్జున, గరికపాటి రాజేంద్ర కుమార్, పాటూరు రమేష్ బాబు, బండ్ల సురేంద్ర, కలికి రాఘవ రెడ్డి, బద్వేల్ వినీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


దగ్ధమైన ఇళ్లను పరిశీలిస్తున్న దృశ్యం

ప్రధాని మోడీని గద్దె దింపాలి

ప్రజాశక్తి-కావలి

వామపక్ష పార్టీల పిలుపు మేరకు పట్టణంలోని తుమ్మలపెంట బస్టాండ్ సెంటర్, కసాయి వీధి, హరిజనవాడ, ఆర్టీసీ బస్టాండ్ ఏరియాలలో శనివారం సిపిఎం -సిపిఐ కార్యకర్తలు కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లాకమిటీ సభ్యులు పసుపులేటి పెంచలయ్య, సిపిఐ కార్యదర్శి నాగరాజు మాట్లాడారు. ప్రజావ్యతిరేక నిరంకుశ మతోన్మాద బిజెపికి ప్రజా పోరాటాల ద్వారా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. మరోపక్క ఆదాని,అంబానీలకు దేశ సంపదను దోచిపెడుతూ, ప్రజలపై ఇప్పటికే పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, ట్రైన్ ఛార్జీలు, ఇంకా రకరకాలుగా ప్రజలపై మోయలేని భారాలు మోపుతున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ మత విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రజల ఐక్యతను దెబ్బతీస్తూ పాలనసాగిస్తున్నారన్నారు. 75 సంవత్సరాల క్రితం అంబేద్కర్, గాంధీ ,మౌలానా ఆజాద్ ,పటేల్, బాబూ జగ్జీవన్ రామ్ వంటి మహనీయుల నేతత్వంలో మనం రూపొందించుకున్న రాజ్యాంగం సైతం నేడు ప్రమాదంలో పడిందన్నారు.దేశ ప్రజల హక్కులు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వంపై సిపిఎం, సిపిఐలు కొనసాగిస్తున్న పోరాటాల్లో ప్రజలు భాగస్వామ్యులు కావాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె చెన్నయ్య, డివైఎఫ్ఐ నాయకులు గోచిపాతల ప్రవీణ్, ఎస్.ప్రభాకర్, సీపీఐ నాయకులు చేవూరి కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.




ఉదయగిరిలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రచార భేరిను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-ఉదయగిరి


ప్రచార భేరి కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.అజయ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో ప్రచార భేరి వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని ప్రతి వ్యక్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను ప్రశ్నిస్తు మోడీని గద్దెదింపి దేశాన్ని కాపాడుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ నెల 14 నుంచి 30వ తేదీ వరకు సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో పాదయాత్రలు ప్రచార సభలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆదరించి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం, మోడీ, అమితాషా నాయకత్వంలో దేశంలో మతోన్మాదాన్ని రెచ్చ గొడుతున్నారన్నారు. ప్రజలను అన్ని రకాల ఇబ్బందులకు గురిచేస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరణ చేస్తూ పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు, నిరంతరంగా పెంచుతుందన్నారు. మరో వైపు దేశంలో మతాన్ని రెచ్చగొట్టి ప్రజల మధ్య చిచ్చుపెట్టడంపై దీనిని వ్యతిరేకంగా సిపిఎం, సిపిఐ దేశవ్యాపితంగా ప్రచార భేరి నిర్వహిస్తుందన్నారు. బిజెపి విధానాలను ప్రజలను వివరించి, చైతన్య వంతం చేయడానికి ఈ ప్రచారం ముఖ్యోద్దేశం అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కాకు విజయ, సిపిఎం మండల కార్యదర్శి పర్దిన్ బాషా, సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు తిరుపతయ్య, గడ్డం నాగేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు నాయబ్, పచ్చ వెంకటేశ్వర్లు, పందిళ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు


కావలిలో ప్రచారం చేస్తున్న సిపిఎం, సిపిఐ నాయకులు

సంక్షేమ పథకాలే ధ్యేయం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందిస్తూ వారి కుటుంబాన్ని ఆర్థికంగా అభివద్ధి చేస్తూ ఆనందాన్ని కలిగిస్తున్నారని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు వెన్నవాడ సచివాలయంలో పరిధిలోని గండ్లవీడు, ఎర్రబల్లి, వెన్నవాడ గ్రామాల్లో ఆయన విస్తతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాల గురించి వారికి తెలియచేస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తెలుసుకున్న సమస్యల పరిష్కారం కోసం రివ్యూ సమావేశం నిర్వహిస్తున్నామని, అన్ని శాఖల అధికారులు ఆ సమావేశాలకు హాజరవుతారని, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలోనే కాదు దేశ చరిత్రలోనే ఏ ప్రభుత్వం అమలు చేయని విధంగా ఇంటింటికి సంక్షేమ పథకాల ద్వారా సంక్షేమ లబ్ది చేకూర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు.ఇప్పటి వరకు నియోజకవర్గంలో 93 సచివాలయాలు ఉండగా 44వ సచివాలయం పరిధిలో పర్యటిస్తున్నామన్నారు. ఆయా గ్రామాల్లో కుటుంబాల వారు సంక్షేమ పాలన పట్ల ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇంకా మరింత వేగంగా ప్రజల్లోకి వెళ్లాలని ఇప్పటి నుంచే ప్రణాళికలను సిద్ధం చేసుకున్నామన్నారు. ఆగస్టులోగా సచివాలయాల పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని పూర్తి చేసేలా చూస్తున్నామన్నారు. ఇందులో భాగంగా గుర్తించిన సమస్యలను మండల అధికారులందరితో కలసి వాటిని పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. గండ్లవీడు గ్రామ బీసీ కాలనీలో విధులు నిర్వహిస్తున్న వాలంటీర్ విధుల నుంచి వెళ్లిపోయాడని, సంక్షేమ పథకాలు అందడం లేదని పలువురు ఎమ్మెల్యే దష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి ఎంపీపీ, ఎంపీడీఓను సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే మేకపాటికి ప్రతి ఇంటింటికి వెళ్లి ఆయా కుటుంబాల వారిని ఆప్యాయంగా పలకరించి సంక్షేమ పథకాలను వివరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకుంటుండడంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి, జేసి ఎస్ కన్వీనర్ నాయకులు వల్లభనేని రాజేంద్ర, పెమ్మసాని శ్రీనివాసులు నాయుడు, స్థానిక సర్పంచ్ మాముడూరి నరసింహులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.


ఆత్మకూరులో ఎంఎల్‌ఎ విక్రమ్‌రెడ్డి

ప్రజాశక్తి-కొడవలూరు

ఎన్నికలు సమీపిస్తే చంద్రబాబుకు ఎన్టీఆర్ గుర్తుకొస్తారని ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ విమర్శించారు. కొడవలూరులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా కొడవలూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో ఎన్టీఆర్ స్ఫూర్తితో తన శేష జీవితాన్ని ప్రజలకు అంకితం చేశానని బాబు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్‌టిఆర్ వైశ్రాయ్ హోటల్లో చెప్పులు వేయించి ఆయన్ను మానసికంగా హత్య చేసిన చంద్రబాబుకు ఇలా మాట్లాడే అర్హత లేదన్నారు. ఎన్‌టిఆర్‌ను వెన్నుపోటు పొడిచి పదవి లాక్కున్న బాబు ఆయనపై ప్రేమ ఒలకపోయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఎన్నికలు సమీపించినప్పుడే ఎన్టీఆర్ జపం చేయడంతోపాటు టీడీపీ కార్యకర్తలు, నాయకులను వాడుకొంటారని చెప్పారు. అధికారంలోకి వచ్చాక పారిశ్రామిక వేత్తలను దగ్గర పెట్టుకొని వారందర్నీ దూరం పెడతారని విమర్శించారు. సమావేశంలో డీసీఎంఎస్ ఛైర్మన్ వీరి చలపతిరావు, ఎంపీపీ గాలి జ్యోతి, ఎంపీటీసీ ప్రతాప్, సర్పంచు కామాక్షి, వైసిపి మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య. నాయకులు ఓట్టూరు సునీతమ్మ, నక్కా తిరుపతమ్మ, కె. నాగేశ్వరరావు. ఎన్.నాగేశ్వరరావు. పి.రవి, తదితరులు పాల్గొన్నారు.


కొడవలూరులో ఎంఎల్‌ఎ ప్రసన్నకుమార్‌రెడ్డి

ప్రశాంతంగా ముగిసిన 'పది' పరీక్షలు

ప్రజాశక్తి-ఉదయగిరి: మండల పరిధిలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా శనివారం ముగిశాయి.మండలంలో గండిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గురుకుల పాఠశాలలో రెండు పరీక్ష కేంద్రాలు ఉదయగిరి ఏ ఆర్ ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలతోపాటు సెయింట్ మేరీస్ ప్రయివేటు హైస్కూల్లో రెండు పరీక్షా కేంద్రంలు మొత్తం నాలుగు సెంటర్‌లలో విద్యార్థులు పరీక్షలు ప్రశాంతంగా పరీక్షలు రాశారు. డిపార్ట్మెంట్ ఆఫీసర్లకు ఎగ్జామినేషన్ చీఫ్ లకు ఉపాధ్యాయ ఉపాధ్యాయులు ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పక్షలు ముగించేందుకు సహరి ంచిన సిఐ గిరిబాబు ఎస్ఐ ఎన్ ప్రభాకర్‌కు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

త్వరగా ఇళ్ల నిర్మాణ పనులు

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్: జగనన్న ఇళ్ల నిర్మాణ పనులు త్వరితగతిన ప్రగతిని చూపాలని ఆత్మకూరు ఎంపీడీఓ సి. శ్రీనివాసులు తెలియజేశారు. శనివారం ఆయన సచివాలయం పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ సహాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంకు 599 ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. వాటిలో కేవలం 316 ఇళ్లకు మాత్రమే జియో ట్యాగ్ చేశారన్నారు. మిగతా 283 ఇళ్ల లబ్ధిదారులకు జియోటాగ్ చేయాలన్నారు. ఇళ్ల లబ్ధిదారులను ప్రోత్స హించి వారు త్వరితగతిన ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. పంచాయతీ కార్యదర్శులు సచివాలయంలో ఈ- సేవ, మీ సేవ, లామినేషన్ సర్వీసులు అధికం గా చేయాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ సక్రమం గా ఉండాలని సూచించారు. సమావేశం లో తహశీల్దార్ లక్ష్మి నరసింహులు, హౌసింగ్ ఇంజినీరు ఉదయ భాస్కర్, విస్తరణ అధికారి ఉషా రాణి, పాల్గొన్నారు.


మాట్లాడుతున్నఎంపీడీఓ సి. శ్రీనివాసులు

పచ్చదనం ప్రశాంతతకు చిహ్నాం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: పచ్చని చెట్లును చూస్తుంటే మనసు ప్రశాంతంగా ఉంటుందని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. జగనన్న పచ్చ తోరణం కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు ఇరిగేషన్ కార్యాలయం వద్ద మొక్కలు నాటే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులతో కలసి కార్యాలయం చుట్టూ మొక్కలు నాటారు. పచ్చదనం ఉంటే అంతా ఆహ్లాదకరంగా ఉంటుందనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు.మొక్క నాటి సంరక్షించే వారి పేరు ఏర్పాటు చేసి వారిని ఇంకా ప్రోత్సహించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మొక్కలు నాటి సంరక్షించి ఆహ్లాదకర వాతావరణం ఏర్పాటు చేసే వారికి ప్రోత్సాహక నగదును కూడా అందచేసేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద తప్పకుండా మొక్కలు నాటి సంక్షించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జల వనరులశాఖ ఎస్ఇ కష్ణమోహన్, ఈఈ వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ డిఇ జనార్ధన్, డిఎస్‌పి కోటారెడ్డి, వైసీపీ పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, సిండికేట్ ఫార్మర్ సొసైటీ చైర్మన్ నాగులపాటి ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సర్దార్, ఇందూరు వెంకట రమణారెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.



కొనసాగుతున్న అగ్నిమాపక వారోత్సవాలు

ప్రజాశక్తి-మర్రిపాడు: రాష్ట్ర విపత్తు, స్పందన, అగ్నిమాపక శాఖ నిర్వహించు వారోత్సవాలలో భాగంగా రెండోరోజు మండల కేంద్రంలోని మోక్ష హెచ్‌పి గ్యాస్ గోడౌన్ లో ఫైర్ సిబ్బంది మాక్ డ్రిల్ నిర్వహించారు.గోడౌన్లలో జరుగు అగ్ని ప్రమాదాలపై అక్కడ ఉన్న సిబ్బందికి వివరిస్తూ పలు సూచనలు సలహాలు ఇచ్చారు. మంటలను ఆర్పే పరికరాలను తనిఖీ చేసి అవి పని చేయు విధానాన్ని గురించి వివరించారు. గ్యాస్ గోడౌన్ సిబ్బందికి గోడ ప్రతులను, కరపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో గ్యాస్ యజ మాని మనోహర్, సిబ్బంది నరసింహ, బాషా, ఇన్చార్జి అగ్నిమాపక అధికారి బి పెంచలయ్య, వెంకటేశ్వర్లు, రాజేష్, సంధాని, వేమారెడ్డి పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్తు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 10వ వార్డులో జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహి ంచారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనందరెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు వైసిపి నాయకులు జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, వైస్ చైర్మన్ షేక్ సర్దార్, వైసిపి నాయకులు నోటి వినయ్ కుమార్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు తుమ్మల త్రివేణి, పొడ మేకల పెంచలయ్య, నాయకులు సయ్యద్ జమీర్ , కొప్పోలు చిన్నపరెడ్డి, తోకల వెంకటేశ్వర్లు, సచివాలయ కన్వీనర్లు గహ సారథులు పాల్గొన్నారు.

టార్గెట్లను పూర్తి చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి: హౌసింగ్ లో ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు ఇచ్చిన టార్గెట్లను వెంటనే పూర్తి చేయాలని ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్ పేర్కొన్నారు. శనివారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెం ట్‌లు పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి మల్లికార్జున, ఆర్‌డబ్ల్యు ఎఇ రవీంద్ర, హౌసింగ్ ఎఇ రామారావు, మండల కోఆర్డినేటర్ గాజుల ఇమ్రాన్, కార్యదర్శులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపిడిఒ

గృహ నిర్మాణ పనులు వేగవంతం

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలంలో జగనన్న కాలనీలో నిర్మిస్తున్న గహాలను వేగవంతంగా పూర్తి చేయాలని బోగోలు ఎంపీడీఓ గోవిందరాజులు పేర్కొన్నారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ గోవిందరాజులు మాట్లాడుతూ మండలంలో జగనన్న కాలనీలో నిర్మిస్తున్న ఇళ్లను వేగవంతంగా పూర్తయ్యేలా సమన్వయంతో అధికారులు పనిచేయా లన్నారు. ఇల్లు నిర్మించుకునే వారికి ప్రభుత్వం నుంచి అందించే మెటీరియలను అందించి వారిని వేగవంతంగా కట్టించే బాధ్యత అధికారులు తీసుకోవా లన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తే నూరుశాతం ఇళు పూర్తవుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో గహ నిర్మాణ శాఖ ఎఇ ,వెంకటయ్య, ఇఒపిఆర్‌డి శ్రీదేవి, రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, వాలంటరీలు పాల్గొన్నారు.

అనాథ మహిళకు ఆదరణ

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం, ముంగమూరు క్రాస్ రోడ్డు, జాతీయ రహదారి పక్కన ఉన్న భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రం వ్యవస్థాప కులు డాక్టర్ కట్టిపల్లి సింహాద్రి రావు, భవానిలు శనివారం మాటలు రాని అనాథ మహిళను హక్కున చేర్చుకొని ఆదరించారు. ఈ సందర్భంగా విలేకరులతో సింహాద్రి రావు మాట్లాడుతూ కలిగిరి పోలీసు స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆదరణ కేంద్రానికి అనాథ మహిళను పంపారని, మాటలు రాని ఈమెను తన వారు గుర్తించి తీసుకెళ్లాలని , వివరాలకు ఈ నెంబర్ను 6300646402,9701294456 సంప్రదిం చాలని తెలిపారు.

750పొగాకు బేళ్లు కొనుగోలు

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలంలోని డిసి పల్లి పొగాకు వేలం కేంద్రానికి తిక్కవరం క్లస్టర్ కు చెందిన రైతులు826 పొగాకు బేళ్లను తీసుకొచ్చారు.వీటిలో 750బేళ్లను పలు కంపెనీలకు చెందిన వ్యాపారస్తులు కొనుగోలు చేశారు.వివిధ కారణాలతో 67పొగాకు బేళ్లను తిరస్కరించగా, అధిక బరువుతో ఉన్న 9పొగాకు బేళ్లను వేలానికి తిరస్కరించారు. వీటిలో ఎన్‌ఎస్ 35ఎన్ బి 18సిఆర్14ఉన్నాయి.కిలో పొగాకు గరిష్ట ధర రూ.200 కనిష్ట ధర రూ.174.సగటు ధర రూ.191.97 నమోదైందని వేలంలో 8మంది కంపెనీ వ్యాపారస్తులు పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు.

భూసార పరీక్షల ప్రాముఖ్యతపై వర్క్‌షాపు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: మండలంలోని నువ్వూరుపాడు రైతు భరోసా కేంద్రంలో అన్ని రైతు భరోసా కేంద్రాల విఎఎలకు ,ఎంపిఇఒలకు ఎఈఓకు రైతులకు నేల ఆరోగ్యం భూసార పరీక్షల ప్రాముఖ్యతపై మండల స్థాయి వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు వి. దేవసేనమ్మ , నేలలు వాటి ఆరోగ్యం భూసార పరీక్షల ఆవశ్యకత ప్రాముఖ్యతపై ఆర్ బి కే స్టాఫ్‌కు వివరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మండల వ్యవసాయ శాఖ అధికారి కిషోర్ బాబు మాట్లాడుతూ మట్టి నమూనాలను తీసే ప్రక్రియను క్షేత్రస్థాయిలో వివరించారు. అనంతరం భూసార పరీక్షల ఫలితాల కార్డు వలన ఉపయో గాలు వాటి ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈఓ కష్ణవేణి, అన్ని రైతు భరోసా కేంద్రాల సిబ్బంది, రైతులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

సజ్జల భార్గవ్ రెడ్డి పై కేసు నమోదు

ప్రజాశక్తి-కావలి

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబుపై తప్పుడు రాతలు రాస్తున్నటువంటి 'సాక్షి పేపర్' మీద తప్పుడు వీడియోలు మార్ఫింగ్ చేసి, సోషల్ మీడియాలో పెడుతున్న టువంటి వైస్సార్సీపీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సజ్జల భార్గవ్ రెడ్డిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ పార్లమె ంటు ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి ప్రసాదరావు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శిమొగలి కల్లయ్య ,పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, కావలి నియోజకవర్గం ఎస్సీసెల్ అధ్యక్షులు దావులూరి దేవకుమార్, మాజీ కౌన్సిలర్ చిన్ని, పట్టణ ఎస్సెల్ అధ్యక్షులు అక్కిలిగుంట సూరి, చిన్న, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

Before The Honourable Deputy Registrar Of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 206 of 2021

M/s. Sri Sai Anjana Chit Funds India. Pvt., Ltd., Kavali Branch, Rep.by its Legal Officer, **Shaik Magbul Basha,** Being authorized person ... Disputant.

Versus

1. Mr. **Darsi Ravi Chandra** and 2 Others ... Opponents.

Notice

To,
Opp-3. Mr. **Burla Audisesha Reddy,** S/o **Venkata Krishna Reddy,** Occ: OPTG Commercial Staff Of Krishna Patnam Section STNC, R/o Burla Venkata Krishna Reddy Western Colony, Bitragunta, Bogolu Mandal, SPSR Nellore District.

పై నెంబరున డిస్‌ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే18-04-2023**దికి వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

సయ్యద్ సిరాజుద్దీన్, బి.ఎస్‌సి., బి.ఎల్.,
కె.నవకోటి, బి.కాం., ఎల్.ఎల్.బి,
డిస్‌ప్యూటెంట్ తరఫు అడ్వకేట్స్, నెల్లూరు.

Before The Honourable Deputy Registrar Of Chits at Nellore
(Application for reference of a Dispute)
Dispute No. 73 of 2021

M/s. Sri Sai Anjana Chit Funds India. Pvt., Ltd., Branch at Saraswathi Nagar, Dargamitta, Nellore City., Rep.by its Legal Officer, **Shaik Magbul Basha,** Being authorized person ... Disputant.

Versus

1. Mr. **Mahammad Mohsin Ahmed Siddiqui** and 2 Others ... Opponents.

Notice

To,
Opp-1. Mr. **Mohammad Mohsin Ahmed Siddiqui,** S/o **Abubakar Siddiqui,** Occ: Accountant in Murali Krishna Hotels, R/o D.No. 21-591, Near Vignan E.M. School, Janda Street, Kotamitta, SPSR Nelore District.
Opp-2. Mr. **Gudluru Pavan Kumar,** S/o **Govinda Rao,** Occ: Employee in Murali Krishna Hotel, R/o D.No.26-1-852 C, B.V. Nagar, SPSR Nellore District.
Opp-3. Mrs. **Mohammad Shabana Siddiqua Banu,** W/o **Mohsin Ahmed Siddiqui,** R/o D.No. 21-591, Near Vignan E.M. School, Janda Street, Kotamitta, SPSR Nelore District.

పై నెంబరున డిస్‌ప్యూటెంట్ మీ నుండి చిట్ బాకీ బ్యాలెన్స్ మొత్తం రాబట్టుకొనుటకు పైన తెలిపిన డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో కేసు దాఖలు చేసియున్నారు. సదరు కేసు లో మీకు నోటీసునిమిత్తం **తే18-04-2023**దికి వాయిదా వేసియు న్నారు.కావున వాయిదా రోజు **ఉదయం 11.00 గంటలకు** మీరు స్వయంగాగానీ లేదా వకీలు ద్వారాగానీ పైన తెలిపిన డిప్యూటీ రిజి స్ట్రార్ ఆఫ్‌చిట్స్, నెల్లూరు వారి ఆఫీసులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

సయ్యద్ సిరాజుద్దీన్, బి.ఎస్‌సి., బి.ఎల్.,
కె.నవకోటి, బి.కాం., ఎల్.ఎల్.బి,
డిస్‌ప్యూటెంట్ తరఫు అడ్వకేట్స్, నెల్లూరు.

శ్రీ మహారాజ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు : కందుకూరు
O.S.No. 333 / 2021

బిట్వీన్:
గడ్డం నాగేశ్వరరావు ... ప్లెయిన్‌టిఫ్
వర్సెస్
ఎండ్లూరి హనుమంత రావు ... డిఫెండెంట్

నోటీసు

టు,
ఎండ్లూరి హనుమంతరావు, తండ్రి **మాతయ్య,** పోలినేనివారిపాలెం గ్రామం, వల్లేటివారిపాలెం మండలం, ఓల్డ్ ప్రకాశం జిల్లా, (ప్రస్తుతం నెల్లూరు జిల్లా).

పై నెంబరు వ్యవహారములో మీరు డిఫెండెంట్ అయి ఉన్నారు. ప్లెయింటిఫ్ మీపై పై కోర్టులో బాకీ రాబట్టుకొను నిమిత్తం మీపై పై దావాను వేసియు న్నారు. పై కోర్టు వారు మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ మీకు జారీ కానందువలన శ్రీ పై కోర్టువారు మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా జారీ చేయమని కోరుచూ పై కేసును **తేది: 18-04-2023 నకు** వాయిదా వేసియున్నారు. కావున మీరు **తేది: 18-04-2023 ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు నందు స్వయముగా గానీ, లేక మీ తరపు న్యాయవాదిని కానీ హాజరుపడి పై దావాలో మీరు తెలుపుకొనవలసిన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై వాజ్యమును మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది.

వాయిదా తేది: 18-04-2023

పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వి.నాగరాజు
న్యాయవాది, గుడ్లూరు.